ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.05.06.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్రాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించనుంది.
2. నియోజవర్గాల పునర్విభజన వలన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు.
3. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలో ఇథనాల్ కంపెనీ నిర్మాణాలను నిన్న అడ్డుకున్న 40 మంది పై పోలీసులు కేసులు నమోదు చేశారు.
4. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి న్యూఢిల్లీలోని తన నివాసంలో సిందూర్ ప్రత్యేక మొక్కను నాటారు.

-----------------------

**CABINET MEETING**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, వానాకాలం సాగు, హ్యామ్ పద్ధతిలో రోడ్ల నిర్మాణం, కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ కమిషన్ నివేదిక తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

**(DESK)**

-----------------------

**జోగులాంబ గద్వాల**

జోగులాంబగద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మాణం అవుతున్న ఇథనాల్ కంపెనీ పనులను అడ్డుకొని.. వాహనాలను ధ్వంసం చేసిన ఘటనలో ఇథనాల్ కంపెనీ సీఈఓ మంజునాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 40 మంది పై కేసు నమోదు చేశారు. నిన్న ఘటన జరిగిన అనంతరం పోలీసులు రెండు వాహనాల్లో దాడులకు పాల్పడిన వారిని మానవపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దాడులకు పాల్పడిన వారి వీడియోలు.. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఘటన జరగడానికి 40 మంది కారకులుగా అధికారులు గుర్తించారు. వీరిలో 12 మందిని పోలీసులు అరెస్టు చేసి ఈ రోజు కోర్టులో ప్రవేశపెట్టారు. మిగిలిన వారిలో కొందరు గాయపడి వైద్య సేవలు పొందుతుండగా.. మరికొందరు పరారీలో ఉన్నారు...

**PTC/MAHABNAGAR**

-------------------------

**KARIMNGAR – CHADA V REDDY**

నియోజవర్గాల పునర్విభజన వలన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడానికి తాత్సరం చేస్తుందన్నారు. సాగు నీటి ప్రాజెక్ట్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**(PTC)**

-----------------------------

**SPECIAL FEATURE- 11 YEARS OF GOVT**

గత దశాబ్ద కాలంగా సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం (గరీబ్ కళ్యాణ్) అనే మూడు కీలక సూత్రాలతో భారత్ అద్భుతమైన పరివర్తనను సాధించింది. ఈ ప్రయాణంలో ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, సంస్కరణలు దేశ రూపు రేఖలనే మార్చివేశాయి. ఆకాశవాణి వార్తా విభాగం గత 11 సంవత్సరాలుగా కీలక రంగాలలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఒక ప్రత్యేక నివేదికను మీకు అందిస్తోంది. నేడు మనం దేశ యువతరం సాధికారత (అమృత పీడి)కు కీలకమైన విద్య, క్రీడా రంగాలపై దృష్టి సారిద్దాం.

నేడు కేంద్ర ప్రభుత్వం విద్య, క్రీడల ద్వారా భవిష్యత్ తరాలకు పునాది వేస్తోంది. విద్యారంగంలో, ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సంపూర్ణమైన,సమ్మిళిత అభ్యాసాన్ని అందించడానికి ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. జాతీయ విద్యా విధానం (NEP) 2020 కింద 2030 నాటికి పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత పాఠశాల స్థాయి వరకు 100 శాతం నమోదును, 2035 నాటికి ఉన్నత విద్యలో 50 శాతం నమోదును సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రముఖ విద్యావేత్త మావడూరి సూర్యనారాయణ మూర్తి నూతన విద్యా విధానంపై ఈ విధంగా స్పందించారు....

------------ **బైట్ సూర్యనారాయణ మూర్తి** ------------

విద్యతో పాటు క్రీడలు కూడా జాతీయ ప్రాధాన్యతగా మారాయి. ఖేలో ఇండియా ఉద్యమం కింద వెయ్యి కంటే ఎక్కువ శిక్షణా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. 3 వేల మంది యువ క్రీడాకారులకు ఏటా 6.28 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతోంది. టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (TOPS) దేశంలోని అగ్రశ్రేణి క్రీడాకారులకు శిక్షణ, పరికరాలు, అంతర్జాతీయ అవకాశాలతో అవసరమైన మద్దతు ఇస్తోంది. ఈ ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.

----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీవార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**ENVIRONMENT**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల, పౌర సంఘాలు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. పర్యావరణ ప్రేమికులు మొక్కలు నాటడంతో పాటుగా పర్యావరణం పై అవగాహన ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలని వక్తలు పిలుపునిచ్చారు.

**( SHANKAR)**

------------------------

**PM – SINDOOR PLANT**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేడు న్యూఢిల్లీలోని తన నివాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సింధూర మొక్కను నాటారు. 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధంలో అసాధారణ ధైర్యం, దేశభక్తిని ప్రదర్శించిన గుజరాత్‌లోని కచ్‌కు చెందిన ధైర్యవంతులైన తల్లులు, సోదరీమణులు ఈ మొక్కను ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇటీవల గుజరాత్‌లో తన పర్యటనను గుర్తుచేసుకుంటూ, సింధూర మొక్క బహుమతి దేశంలోని మహిళా శక్తి ధైర్యం, ప్రేరణకు బలమైన చిహ్నంగా నిలిచిపోతుందని మోదీ అన్నారు.

**NSD**

-------------------------

**PONNAM PRABHAKAR**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గోల్కొండ ఏరియా హాస్పిటల్ లో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పర్యవరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహనతో వ్యవహరించాలని కోరారు.

--------- బైట్ – పొన్నం ప్రభాకర్ ------------

**( SHANKAR)**

-------------------------

**WANAPARTHY – ENVIRNONMEN RALLY**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్తులవ్వాలని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.అర్ సునీత పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం బస్టాండ్ వరకు పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత మాట్లాడుతూ... వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందన్నారు

**సౌండ్ బైట్ : ఎం.అర్.సునీత**

పీటీసీ/వనపర్తి

-------------------

**MAHABOOBNAGAR - ENVIRONMENT**

పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవాళి మనుగడకే ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని జోగులాంబ గద్వాల జోన్ అటవీ శాఖ అధికారి రాంబాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఎండ్ థా ప్లాస్టిక్ పొల్యూషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.

**------- Byte రాంబాబు ---------**

**( PTC)**

**-------------------------------**

**KOTHAGUDEM**

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటాలని భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు చెందిన ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ కోరారు. తాను గత 1800 రోజులుగా రోజుకొక మొక్క నాటుతున్నట్లు ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు.

---------- బైట్ – రాజశేఖర్ --------

**(PTC)**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

--------------------